# శ్రీ విష్ణు నిధి

మీ నక్షత్రం ప్రకారం ......32 పేజీల కలర్‌తో...



## సాక్ష్యాత్తు బ్రహ్మ కడిగిన పాదాలు

ఉదయం లేవగానే కనపడేలా పెట్టుకోండి. శుభకరం... ధనకరం... ఆనందకరం.

మైథిలీ వెంకటేశ్వరరావు

# శ్రీ విఘ్ననిధి

మైథిలీ వెంకటేశ్వరరావు

**శ్రీ విష్ణునిధి**

మైథిలీ వెంకటేశ్వరరావు

వెల రూ.. 130/-లు.

కాపీరైట్ : గూటూరి వెంకటేశ్వరరావు

ప్రథమ ముద్రణ:

2012

నోట్: ఈ పుస్తకములో విషయసూచిక ఇవ్వకపోవటానికి కారణం ఇందులోని ప్రతి విషయమూ వరుసగా చదువుకుంటూ, తెలుసుకోవాలన్న సదుద్దేశంతో ఈ ప్రయత్నం చేస్తున్నాను.

-రచయిత

# శ్రీ విఘ్ననిధి

## కొబ్బరికాయ సాంప్రదాయం దేవలోకానిది

ఓసారి వినాయకుడు శివుణ్ని 'నీ తల కావాలి' అని అడిగాడు. ఏం చెయ్యాలో అర్థంకాక శివుడు శ్రీమహావిష్ణువుని తలచాడు. అనంతరం ఈశ్వరుడు 'అది కుదరదు కాని దానికి తగ్గదిస్తానని' చెప్పి మూడు కనులున్న నారికేళమును విఘ్నేశ్వరునికిచ్చి తృప్తి పరిచాడట. ఆపై దేవతలు టెంకాయలు సమర్పించే సంప్రదాయం ప్రారంభమైంది. దేవలోకంలో ప్రారంభమైన ఆ సాంప్రదాయం భూలోకంలోకీ వచ్చింది.

# పురుషులకి ఏం అదిరితే

# ఏం ఫలం

సప్తకల్పంలో శ్రీమహావిష్ణువు మనువుకు బోధించిన మత్స్యపురాణం ప్రకారం పురుషులకి కుడిభాగంలో వెన్ను ప్రాంతంలో అదిరితే శుభం.. అదే ఎడమవైపు వెన్ను భాగంలో, ఇంకా గుండె మీద అదిరితే మంచిది కాదు. అదే లలాటం మీద అదిరితే మంచి ఉన్నత స్థానాభివృద్ధి. తల అదిరితే స్థిరాస్థులు కొనే అవకాశం ఉంటుంది. ఇక కనుబొమలు అదిరితే అంబుజాక్షిల కటాక్షం. మహాధనం కంటి కొస అదిరితే కలుగుతుంది. ఇక కనురెప్పలు అదిరితే ఆ రోజున మీకు ఎదురుండదు. చెవి అదిరితే కుటుంబంలో శుభకార్యం జరుగుతుంది. పొట్ట అదిరితే సంతోష సౌఖ్యాలు. అదే చేయి అదిరితే ఆకస్మిక ధనలాభం. భుజం అదిరితే సుఖం. ముక్కు మహా సౌఖ్యకీర్తి. జఘనమందు అదిరితే ధనం.. స్త్రీలకు ఎడమవైపు, పురుషులకి కుడివైపు అదిరితే శుభము.

**చిమ్మిలి అనగా నువ్వులు, బెల్లం, ఎండుకొబ్బరిలతో తయారు చేసినది**

# పూజలో పాటించాల్సినవి

★ శుభ్రత తొలుత ముఖ్యంగా పాటించాల్సినది.

★ పూజా సమయంలో ధరించిన దుస్తులు ఎక్కడా చిరిగి ఉండకూడదు.

★ పట్టుబట్టలకి నలుపు ఉన్నా దోషం లేదు.. కానీ...? అంచు వుండాలి.

★ పూజకు సిద్ధమై పట్టు దుస్తులు ధరించి ఏదైనా తింటే ఆ దుస్తులు పూజకు పనికి రావు. వివాహాది శుభకార్యాల్లో వాడిన పట్టువస్త్రాలు భగవంతుని పూజకు పనికి రావు.

★ పూజ చేసే స్త్రీ లక్ష్మీదేవిలా వుండాలి.

★ పూజా సమయంలో దీపం ఆరితే, వెలిగించి మొదట్నించి పూజను ప్రారంభించాలి.

★ పూజలో అలంకరించినవి ఏవైనా తీయాలంటే సూర్యోదయానికి ముందే తీయాలి.

★ పూల తొడిమలు, తీగలు వంటివి తీసి పూలను పూజకి వాడుకోవాలి.

★ నీటితో పూలను కడుగరాదు.

★ అక్షింతలను ఎప్పటికప్పుడు తయారు చేసుకుని పూజలో వాడాలి.

★ పూజామందిరంలోకీ, పూజలు జరిగే ప్రదేశాలలోకి కుడికాలు ముందు పెట్టి ప్రవేశించాలి.

★ భగవంతునికి సమర్పించే పండ్లూ, తమలపాకులూ వంటి వాటిని నేలపై ఉంచరాదు.

★ పవిత్ర దినములలో శ్రీమహావిష్ణువు తులసిలో ఉంటాడు. ఆ రోజుల్లో తులసి దళాలను కోయకూడదు.

★ పూజ మధ్యలో ఎక్కువ సార్లు లేవకుండా పూజకు కావాల్సిన అన్ని వస్తువులనూ సిద్ధం చేసుకుని పూజని ప్రారంభించాలి.

## పానకాలస్వామికి పానకం సమర్పించే ఆచారం ఎప్పటిది

గజాకృతిలో వున్న కొండ మంగళగిరి కొండ. పూర్వము మేత కోసం ఓ గోవు నిత్యం కొండపైకి వెళ్ళి వస్తుండేది. సాయంత్రం ఇంటికి వచ్చాక దాని పొదుగు వట్టిపోయి వుండేది. అలా రోజూ ఎందుకు జరుగుతుందో అర్థంకాక ఓ రోజు గోపాలకుడు ఆ గోవుని

అనుసరించాడు. ఆ గోవు క్షీరాన్ని ఛాయా రూపంలో ఉన్న ఓ వ్యక్తి గ్రోలుతుండటం చూస్తాడు. తర్వాత ఆ ఛాయ పర్వత బిలంలోకి వెళ్ళటం చూస్తాడు. ఆ రాత్రి కలలో శ్రీమహావిష్ణువు అతడికి కనిపించి 'నముచి' అనే రాక్షస సంహారం కోసం తాను ఆవిర్భవించనట్టు సందేశం ఇస్తాడు. ఆ మరుసటి రోజు అందరితో కలిసి ఆ బిలం వద్దకెళ్ళి గోక్షీరాన్ని సమర్పిస్తాడు. ఆశ్చర్యంగా అందులోంచి సగం బైటికి వచ్చేస్తాయి. దాన్ని భక్తిశేషంగా స్వీకరిస్తారు అంతా. ఆ విషయం మహారాజుకి తెలిసి గోపురం కట్టించాడు. కృతయుగం నాటిది. అప్పుడు దేవతలు అమృతాన్ని నివేదించేవారు. త్రేతాయుగంలో గోఘృతాన్నీ, ద్వాపరయుగంలో గోక్షీరాన్నీ ఈ కలియుగంలో పానకాన్నీ సమర్పిస్తున్నారు. గాలిలో తేలుతున్నట్లుండే ఈ మంగళగిరి గాలిగోపురం కంచిలోని ఏకామ్రనాథాలయంలోని గాలిగోపురంతో సమానమైనది. అంతటి విశిష్ఠతలు గల ఈ పానకాల స్వామి కొండమీద మధ్యాహ్నం తర్వాత దేవతలు సందర్శిస్తారని చెబుతారు. అందుకే మధ్యాహ్నం దాటితే కొండ మీద ఎవరూ వుండరు.

## భార్యని బాధపెడితే

పరస్త్రీ వ్యామోహంతోనో ... మరో కారణంతోనో గానీ భార్యని వదిలిన వాడి పాపం ఎంతటిదంటే గాడిద చర్మాన్ని వెంట్రుకలు పైకి కనిపించేలా కప్పుకొని 'భార్యని వదలినవాడిని... భిక్ష వేయండి...' అని రోజుకు ఆరు ఇళ్ళు అడుక్కుంటూ, అలా ఆరుమాసాలు చేస్తే మరుజన్మలో పురుగుగా పుట్టే గతీ, ఈ జన్మలో అంతకన్నా హీనంగా బ్రతికే ఖర్మ తప్పుతుందని శాస్త్ర సారాంశము. పతితుడైన తండ్రినైనా వదిలించుకోవచ్చు గాని పతిత అయిన తల్లిని వీడరాదని మహా శాస్త్ర పరమార్థము.

## నిరాశా నిస్పృహలతో వుంటే శ్రీరామాయణ మహాభారతాలు చదవండి

★ సకల పురాణ ఇతిహాస వేద సారంశములవి.

★ లోకంలో భోగాలంటే అర్థమవుతుంది.

★ ధనం కోసం అధికారం కోసం ఎంతటి నీచానికైనా పాల్పడేవాళ్ళు ఎలా ప్రవర్తిస్తారో తెలుస్తుంది.

★ సకల ధర్మ శాస్త్ర సారాంశము.

★ ధనాన్ని ఎలా కాపాడుకోవాలి.

★ స్త్రీ పతివ్రతా ధర్మాలు.

★ కష్టాలూ, సుఖాలూ వచ్చినప్పుడు ఎలా ప్రవర్తించాలి.

★ పగా, ప్రతీకారాలు ఎలా తీర్చుకోవాలి.

★ యజ్ఞ, యాగాది వ్రతాలు ఏ ఏ ఫలితాల్నిస్తాయి.

★ తీర్థయాత్రల స్థల మహత్యాలు.

★ గృహాన్ని ఎలా నడపాలి... స్త్రీ గృహ ధర్మాలు.

★ శత్రువులెలా అవుతారు?

★ బలమూ, శక్తి, అండ ఎంతటి విజయాన్నిస్తాయి.

★ కామం, కోర్కెలు, అహం.. ఎంతటి వినాశనాన్ని తెస్తాయి.

★ స్నేహానికి నిర్వచనము.

★ ధనం వుంటే సమాజం ఎలా చూస్తుంది, ఆ ధనమే లేకపోతే ఎలా చూస్తుంది?

★ సకల పితృదేవ ఋణాలు ఎలా తీర్చుకోవాలి.

★ మంచితనమూ, ధర్మతత్త్వమూ ఎంతటి మహర్దశను కలిగిస్తుంది.

★ శ్రమ, పట్టుదలలు ఎంతటి అపజయాన్ని విజయంగా మారుస్తాయి.

★ పెద్దల యెడల భక్తి వుంటే, అదే లేకపోతే ఎటువంటి శుభాలూ, అశుభాలు జరుగుతాయి.

★ అతిప్రేమ ఎంతటి విధ్వంసాన్ని సృష్టిస్తుంది.

★ పరస్త్రీ పొందు కోరితే ఎంతటి అవమానం.

★ అసలు సిసలు మహా సౌఖ్యసుఖాలు ఎలా వుంటాయి.

★ జనకుని భార్య పేరు ఎంతమందికి తెలుసు... ఆ పేరు తల్చుకున్నంతనే మహాసౌభాగ్యం. ఆ చిన్ని గాథ ఎందులో వుంది?

ఆ ప్రశ్నని ఎంతోమంది నన్ను అడుగుతుంటారు. ఒక్క పదంలో రాయచ్చు. కానీ తెలుసుకోండి. జనకుని భార్య గూర్చి మహాభారతంలో వుంది. సన్యసిస్తానని చెప్పిన జనకునికి గృహస్థ ధర్మాలు గూర్చి చెప్పింది ఆ ఇల్లాలు.

★ అందులో లేనిది ఎక్కడా లేదు. ఎక్కడైనా వున్నది అందులో వుంది. అదే వ్యాసమహర్షి రచియించిన శ్రీమహాభారతము. లక్షల వేలకోట్ల సమస్యలకి పరిష్కారం శ్రీమహాభారతము. ఒక్కసారి చదివినంతనే మహా మోక్షము. మహా సుఖాలను ఇస్తుంది. చదవాల్సింది ముఖ్యంగా మీ పిల్లలే... జీవితంలో మీలా, మనలా మోసపోకుండా వుండటానికీ... లౌక్య ధర్మాలు తెలియటానికి శ్రీరామాయణ మహాభారతములను చదివించండి... శ్రీరామాయణ భారతాలు శ్లోక వచనంలో వున్నవి చదివితే అందులో అంతర్లీనమైన, అమోఘమైన భావన అర్థమవుతుంది.

**పద్మావతి శ్రీనివాసుల వివాహం సందర్భంగా జరిగిన విందులో పాండవ తీర్థం నుంచి శ్రీశైలం వరకు బంతులు పడ్డాయి.**

# దీపావళిని ఎలా చేసుకోవాలి

వ్రతపురాణాల ప్రకారం దివ్య దీపావళిని అయిదురోజులు చేసుకోవాలి. త్రయోదశినాడు అపమృత్యు నివారణార్థము దీపమును వెలిగించి ఇంటి ముంగిట వుంచాలి. దాన్నే యమదీపం అని అంటారు. చతుర్దశి నాడు అనగా నరక చతుర్దశి నాడు సూర్యోదయం ముందే అభ్యంగనస్నానం చేసి మట్టిపెళ్ళలతో ఉన్న ఉత్తరేణి కొమ్మలతో గృహస్థు దిష్టి తీయించుకోవాలి. చతుర్దశి నాడు యమునికి తప్పక దీపారాధన చేయాలి. పితరులు సంతృప్తులవుతారు. ఆపై అమావాస్య ప్రాతః కాలమున తలంటు పోసుకుని దరిద్రాలు పోవటానికి శ్రీలక్ష్మీపూజ చేయాలి. ఆనాడు రావి, మేడి, జువ్వి, మామిడి, మర్రి కొమ్మలను నీటిలో వేసి స్నానం చేయాలి. ఆ తర్వాత గృహిణి చేత దీపముతో నివాళులిప్పించుకోవాలి. అర్ధరాత్రి ఢక్కాలను, భేరీని ప్రయోగించాలి. దాంతో జ్యేష్ఠాదేవి ఇంటినుంచి వెళ్ళిపోతుంది.

అమావాస్యానంతర దినము బలి పాడ్యమి. ఆ పూజ శ్రీమహావిష్ణువుకి ప్రీతికరము. ఆనాటి పూజ మహా

ఫలము. బలి పాడ్యమి నాడు జూదంలో గెలిస్తే సంవత్సరమంతా గెలుస్తారని మహా నమ్మకం. దానికి కారణం ఆనాడే పార్వతీదేవి పరమేశ్వరునితో జూదం ఆడి గెల్చింది. ఆ బలిపాడ్యమినాడు గోపూజ తప్పని సరిగా చేయాలి. ఆనాడు ఆవుల పాలు పిండరాదు. భ్రాత ద్వితీయ అనగా యమునాదేవి తన సోదరుడు యముణ్ని గృహానికి ఆహ్వానించి తన ఇంట భోజనం పెట్టిన రోజు. ఆనాడు సోదరి ఇంట భోజనం చేసిన సోదరునికి పూర్ణాయుష్షుని పొందేలా సోదరికి వరమిచ్చాడు యమధర్మరాజు. అందుకే ఆ రోజు ప్రతి అన్న సోదరి ఇంటికెళ్ళి ఆమె చేతి భోజనం తిని యమునిపాశము నుంచి దూరంగా వుంటున్నాడు.

**శ్రీమహావిష్ణువు మత్స్యావతారాన్ని చైత్రశుక్ల తదియ నాడు కృతమాలా నది నుంచి మత్స్యరూపుడై సత్యవ్రత రాజు చేతుల్లో పడ్డాడు. అ తిథే మత్స్యజయంతి.**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Vishnu+Nidhi**

* * *